

శ్రీశైలంగౌడ్ సమక్షంలో బీజేపీలో చేరిన పలు పార్టీల నాయకులు



షాపూర్‌నగర్ మార్కెట్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ యువ నాయకులు



పార్టీలో చేరిన యువకులకు బీజేపీ కండువాలు కప్పుతున్న కూన శ్రీశైలంగౌడ్

మోసపూరిత హామీలను నమ్మొద్దు

బీజేపీకి ఓటు వేసి గెలిపించాలి: కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్: స్కీమ్‌ల పేరిట తొమ్మిదేళ్లుగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని.. స్కామ్‌లలో కాంగ్రెస్ పార్టీని మించి పోయిందని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. సోమవారం గాజులరామారం డివిజన్ సుభాష్‌చంద్రబోస్‌నగర్, శ్రీరామ్‌నగర్–బీలలో శ్రీశైలంగౌడ్ ఎన్నికల ప్రచారం చేవారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు రెండు మోసపూరిత హామీలు చేస్తున్నాయని వాటిని నమ్మొద్దన్నారు.

◆ కాంగ్రెస్ అభ్యర్థి జూబ్లీహిల్స్‌లో, బీఆర్‌ఎస్ అభ్యర్థి విల్లాలో ఉంటాడని విమర్శించారు. వారికి ఓటేస్తే ప్రజల నెత్తిన టోపీ పెడతారన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి ముఖ్యమంత్రి అవుతారని పేర్కొన్నారు. బీసీలకు రాజ్యాధికారం అందించేందుకు ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యే చేసిన అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించాలన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీశైలంగౌడ్ కోరారు.

◆ రంగారెడ్డినగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్‌కు చెందిన బీజేపీ నాయకులు సాయిగౌడ్, ఓం ప్రకాష్, వెంకటేష్, శ్రీనివాస్‌గౌడ్, రఘుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున యువకులు బీజేపీలో చేరగా శ్రీశైలంగౌడ్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అచ్యుత్, నాగ,గోపి, అరవింద్, నరసింహులు, శివ, సాయి, శివ, వెంకట్ సాయి, అభిరామ్‌గౌడ్, ఓం గౌడ్, వెంకటేష్, శ్రీను, అనిల్, రాజు, వేణుగోపాల్, గోవర్దన్, అజయ్, వేణు, శ్యామ్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

◆ శ్రీశైలంగౌడ్ కుమారుడు కూన కృష్ణగౌడ్ లెనిన్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేశారు. అభివృద్ధి కోసం తన తండ్రికి ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అదే విధంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పలు ప్రాంతాల్లో జరిగిన ప్రచారంలో పాల్గొన్నారు.



గాజులరామారంలో బీజేపీ నాయకుల ప్రచారం



లెనిన్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కూన శ్రీశైలంగౌడ్ తనయుడు కూన కృష్ణగౌడ్



సూరారంలో బీజేపీ నేతల ప్రచార ర్యాలీ

పది మంది నామినేషన్ల తిరస్కరణ

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థుల దరఖాస్తుల స్క్రూటీని సోమవారం నిర్వహించారు. మొత్తం 32 మంది అభ్యర్థులు నామినేషన్‌లు వేయగా వారిలో పది మంది నామినేషన్లను తిస్కరించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. కూన దినేష్‌కుమార్‌గౌడ్, కొలన్ నీరజ, రాసూరి చంద్రశేఖర, కత్రం మంజులత, కిరణ్‌కుమార్, మహ్మద్ అజార్, లక్ష్మణ్‌రావు, నరసింహులు, ఆసిఫ్, ఠాకూర్ జ్యోతి సరైన వివరాలు సమర్పించక పోవడంతో వారి దరఖాస్తులను తిరస్కరించామని తెలిపారు.

జంగ్ తెలంగాణ 2023

తనిఖీలు ముమ్మరం



ఆర్టీసీ బస్సులో సోదాలు జరుపుతున్న పోలీస్ అధికారి

సుభాష్‌నగర్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చెక్‌పోస్టులో వద్ద వాహనాల తనిఖీలను పోలీసులు ముమ్మరం చేశారు. ఎక్కువ శాతం కార్లలోనే తనిఖీలు చేపట్టిన పోలీసులు, ఇటీవల దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆర్టీసీ బస్సులో ఓ ప్రయాణికుడు వద్ద మూడున్నర లక్షలు దొరకాయి. దీంతో పోలీసులు ఆర్టీసీ బస్సులపై కూడా దృష్టి సారించారు. గాగిల్లాపూర్ వద్ద ఉమ్మడి నిజామాబాద్ మెదక్ జిల్లాల నుంచి నగరానికి వచ్చే ఆర్టీసీ, ప్రైవేట్, బస్సులు, ఆటోలు, లారీలను ఆపుతు అణువణువు సోదాలు జరుపుతున్నారు.

కాంగ్రెస్‌కు బ్రహ్మరథం పడుతున్నారు

కుత్బుల్లాపూర్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డి



కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న కొలన్ హన్మంతరెడ్డి



కొలన్ హన్మంతరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన శ్రీరామ్‌నగర్ వాసులు

నిజాంపేట్: రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని.. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం కట్టనున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యరి కొలన్ హన్మంతరెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గ వర్గం లోని వివిధ ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేపట్టగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ సందరంగా హన్మంతరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల ప్రకటనలో బీఆర్‌ఎస్, బీజేపీ నాయకుల్లో వణుకు పట్టుకుందని,బంగారు తెలంగాణ సాధనకు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

◆ నిజాంపేట్ ఇందిరమ్మ కాలనీ ఫేజ్–1కు చెందిన బోధను రమేష్, చంద్రమౌళి, ఖాసీం, వెంకటేష్, శేఖర్, కృష్ణ, సాంబరాజు, సంజయ్, సుభాష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

◆ బాచుపల్లి పరిధిలోని వివిధ కాలనీల్లో కొలన్ హన్మంతరెడ్డి సతీమణి కొలన్ నీరజారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో ప్రజలకు మేలు కలుగుతుందన్నారు. తన భర్త హన్మంతరెడ్డిని ఆశీర్వదించాలని కోరారు.

◆ గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్, గాజులరామారం గ్రామానికి చెందిన సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో సురేష్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్, సురేందర్ గౌడ్, మానసలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి హన్మంతరెడ్డి పార్టీ కండువాలు కప్పారు.



నిజాంపేట్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కొలన్ హన్మంతరెడ్డి సతీమణి కొలన్ నీరజరెడ్డి

◆ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డికి మద్దతుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా పలువురు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూలకంటి లక్ష్మి రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలంయాదవ్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, క్రాంతి, సత్తిరెడ్డి, నరసింహ యాదవ్, శ్రీను, ప్రభాకర్‌రెడ్డి లు పాల్గొన్నారు.

◆ రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన శ్రీ భవానీ శ్రమశక్తి భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నాగప్ప, బాలాజీ, ఉపాధ్యక్షులు మోహనరావు, సలహాదారులు మొహమ్మద్ ఖాన్‌ల కార్మికులు కాంగ్రెస్‌లో చేరగా వారికి కొలన్ హన్మంతరెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.



హన్మంతరెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన రంగారెడ్డి నగర్‌కు చెందిన శ్రీభవానీ శ్రమశక్తి భవన కార్మికులు



నిజాంపేట్‌లో ప్రచారంలో కాంగ్రెస్ నాయకుడు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి

ప్రమాదవశాత్తు చెరువులో పడి అయ్యప్ప మాలాధారుడు మృతి



రమేష్.. ఫైల్..

దుండిగల్: ఓ అయ్యప్ప మాలాధారుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన ఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.. పోలీసులు తెలిపిన వివరాల ప్రచారం .. భౌరంపేట్ కుమ్మరి బస్తీకి చెందిన రమేష్(45) గండిమైసమ్మలోని శ్లోక స్కూల్‌లో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. కాగా అయ్యప్ప దీక్ష పుచ్చుకున్న రమేష్ కేపీహెచ్‌బీలోని సన్నిధానంలో ఉంటున్నాడు. ఈ నెల 10వ తేదీ రాత్రి ఇంటికి వచ్చి తిరిగి సన్నిధానానికి వెళ్తుండగా కాముని కుంటలో పడి మృతి చెందాడు. సోమవారం ఉదయం చెరువులో శవమై తేలగా ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడిని రమేష్‌గా గుర్తించారు. కాగా రమేష్‌కు ఫిట్స్ వస్తుంటాయని అన్నారు. ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెంది ఉంటాడని అతని భార్య అనిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



కుత్బుల్లాపూర్: వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ఓ యువకుడి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్‌కు చెందిన ఎలక్ట్రీషియన్ మహేష్(30) ఈ నెల 12న దీపావళి పండుగను పురస్కరించుకుని టపాసులు కొనుగోలు చేసేందుకు పల్సర్ బైక్ (టీఎస్ 08 ఎఫ్ఆర్ 5406)పై బోయిన్‌పల్లికి వైపు వస్తుండగా మార్గమధ్యలో కండ్లకోయ వద్ద వేగంగా వచ్చిన లారీ (టీఎస్ 08 యుహెచ్ 0557) అతని బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కింద పడిన మహేష్ తల మీదుగా లారీ చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రసాయన పరిశ్రమలో అగ్నిప్రమాదం



పరిశ్రమలో మంటలు అంటుకున్న దృశ్యం

జీడిమెట్ల: టపాసులు ఓ రసాయన పరిశ్రమలో పడటంతో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫైర్ ఆఫీసర్ సుభాష్‌రెడ్డి వివరాల ప్రకారం.. ఆదివారం రాత్రి 8.15గంటల ప్రాంతంలో జీడిమెట్ల ఫేజ్–1లోని శ్రీశ్రీ కెమికల్స్ పరిశ్రమలో మంటలు అంటుకున్నాయని జీడిమెట్ల ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందింది. వెంటనే జీడిమెట్ల, సనత్‌నగర్‌కు చెందిన ఫైర్‌స్టేషన్ వాహనాలు ఘటనాస్థలికి చేరుకున్నాయి. గంట పాటు శ్రమించిన ఫైర్ సిబ్బంది మంటలను అదుపుచేశారు.

అస్వస్థతకు గురైన ఫైర్ సిబ్బంది..

మంటలను అర్పేక్రమంలో తీవ్రమైన ఘాటైన వాసనలు వెలువడటంతో జీడిమెట్ల ఫైర్‌స్టేషన్ రాజేందర్, వీరోజీ, శ్రీధర్‌లు తీవ్రమైన దగ్గుతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వీరిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా రెండు గంటల పాటు ఆక్సిజన్‌ను అందించిన వైద్యులు వారు కుదురుకున్న అనంతరం ఇంటికి పంపించారు.

పరిశ్రమలో టపాసుల పడటంతో అంటుకున్న మంటలు..

పరిశ్రమలు రసాయన డ్రమ్ములు భారీగా నిల్వ ఉంచారు. సమీపంలో ఉన్నవారు టపాసులు కాల్చడంతో టపాసులు ఎగిరి పరిశ్రమలో పడ్డాయి. మిరుగుల వేడికి రసాయన పరిశ్రమలో ఉన్న డ్రమ్ములు అంటుకోవడంతో తీవ్రంగా మంటలు వెలువడ్డాయి. స్థానికులు తొందరగా ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో ఎవరూ లేకపోడంతో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

బారికేడ్లను తొలగించరా?

రంగారెడ్డినగర్: మరమ్మతుల పేరిట రోడ్డుపై ఏర్పాటు చేసిన బారికేడ్‌లు వాహనదారులకు ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. జగద్గిరిగుట్ట ప్రధాన రోడ్డు చాకలి ఐలమ్మ చౌరస్తాలో పది రోజుల క్రితం తాగునీటి పైపులైన్‌కు లీకేజీ తలెత్తడం జలమండలి అధికారులు మరమ్మతు పనులను ఓ కాంట్రాక్టర్‌కు అప్పగించారు. అయితే పనులు పూర్తి చేసిన సదరు కాంట్రాక్టర్ మరమ్మతుల ప్రాంతంలో బారికేడ్‌లను తొలగించకుండా చేతులు దులుపుకున్నాడు.

◆ చౌరస్తా కావడంతో జగద్గిరిగుట్ట, ఆల్విన్ కాలనీ, మరో వైపు శ్రీనివాస్‌నగర్, గాజులరామారం, ఇంకో వైపు షాపూర్‌నగర్ హెచ్ఎంటీ రోడ్డు, ఐడీపీఎల్ ల నుండి వాహనదారులతో ఈ ప్రాంతం నిత్యం రద్దీగా ఉంటుంది. రోడ్డు మధ్యలో బారికేడ్‌లు ఉండటంతో ఆర్టీసీ సిటీ, జిల్లాల బస్సులు టర్న్ చేసుకోవడానికి కష్టతరంగా మారుతోంది.

◆ ఒకే సమయంలో వాహనదారులు వెళ్లేందుకు యత్నించడంతో ఒకొరికొకరు ఢీకొంటూ వాగ్వాదానికి దిగుతున్నారు. రోజుల తరబడి బారికేడ్‌లను తొలగించకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కలుగజేసుకుని రాకపోకలకు ఆటంకంగా ఉన్న బారికేడ్‌లను తొలగించాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.



జగద్గిరిగుట్ట చాకలి ఐలమ్మ చౌరస్తాలో అడ్డంకిగా మారిన బారికేడ్‌లు

కాంగ్రెస్ గూటికి యాదగిరి, నాగరాజు



కాంగ్రెస్‌లో చేరిన చింతల నాగరాజు, యాదగిరిలకు కాంగ్రెస్ కండువా కప్పుతున్న మాణిక్యరావు ఠాక్రే. చిత్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు చింతల యాదగిరి, బీఆర్‌ఎస్‌కేవీ నాయకుడు చింతల నాగరాజులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం గాంధీభవన్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మాణిక్యరావు ఠాక్రే సమక్షం వారు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా చింతల యాదగిరి మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంతరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మధుయాష్కీగౌడ్, వైస్ ప్రెసిడెంట్ మల్లు రవి తదితరులు ఉన్నారు.

35 ఎల్ఎస్‌డీ డ్రగ్స్‌తో పాటు 2.20కిలోల గంజాయి పట్టివేత



గంజాయితో పట్టుబడ్డ శక్తిసోమరాజ్



35 ఎస్ఎస్‌డీ నార్కోటిక్ డ్రగ్స్‌తో పట్టుబడిన సాయిమనీష్‌గౌడ్, ముదవత్ నవీన్

కుత్బుల్లాపూర్: మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడుల్లో 35 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ నార్కోటిక్ డ్రగ్స్‌తో పాటు 2.20 కిలోల గంజాయి పట్టుబడింది. మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్ ఆదేశాలతో ఆదివారం ఉదయం మేడ్చల్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ బృందం బాలానగర్ –ఫతేనగర్ ల మధ్య తనిఖీలు చేపట్టగా యాక్టీవాపై వచ్చిన శక్తిసోమరాజ్(28) వద్ద 2.20 కిలోల డ్రై గంజాయి పట్టుబడింది. శక్తిసోమరాజ్‌ను గతంలో బాలానగర్ తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

◆ కొంపల్లి శివాలయం సమీపంలో రోహిత్ అపార్ట్‌మెంట్‌లో దాడులు నిర్వహించగా నీరుగొండ సాయిమనీష్‌గౌడ్(23) అనే వ్యక్తి వద్ద 20 ఎస్ఎస్‌డీ బ్లాట్స్ నార్కోటిక్ డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అతన్ని అదుపులోకి తీసుకుని విచారించగా దేవరయాంజల్ మల్లన్న కాలనీ ఫేజ్–2కు చెందిన ముదవత్ నవీన్(23) వద్ద 15 ఎల్ఎస్‌డీ బ్లాట్స్ డ్రగ్ లభ్యమైంది. నిందితులను అదుపులోకి తీసుకుని తదుపరి విచారణ నిమిత్తం బాలానగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, ఎల్ఎస్‌డీ బ్యాట్స్ డ్రగ్, యాక్టీవా, సెల్‌ఫోన్ల విలువ 2 లక్షల వరకు ఉంటుందని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి



మృతుడు రాజుగౌడ్

కుత్బుల్లాపూర్: విద్యుత్‌షాక్‌తో ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందిన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్ బాపునగర్‌కు చెందిన పంద్యాల రాజుగౌడ్ (37) ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటాడు. కాగా ఈ నెల 12న ఉదయం రాజుగౌడ్ నివాసముంటున్న ఇంటి యజమాని సురేఖ ఇంట్లో విద్యుత్ వైర్ల నుండి మంటలు రావడంతో రిపేరు చేసేందుకు ఫోన్ చేసింది. ఇంటి మెయిన్‌ను స్విచ్చాఫ్ చేసి పనులు చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగలడంతో రాజుగౌడ్ శరీరానికి మంటలు అంటకుని కుప్పకూలాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి చూడగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

హ్యాట్రిక్ సాధించడం ఖాయం

ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: చేపలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి నేడు రాష్ట్రం ఎగుమతి చేసే స్థితికి చేరుకుందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. సోమవారం దుండిగల్ మున్సిపల్ బౌరంపేట్‌కు చెందిన ముదిరాజ్ సంఘం ఎమ్మెల్యేకు మద్దతుగా తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత ప్రభుత్వాల హయాంలో చెరువులపై ఆధారపడిన ముదిరాజ్ కులస్తుల జీవన స్థితిగతులు చాలా అస్తవ్యస్తంగా ఉండేవన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువులు స్వచ్ఛమైన జలాలతో కళకళలాడుతున్నాయని తెలిపారు. లక్షలాది చేప పిల్లలను చెరువుల్లోకి వదిలి వారికి జీవనోపాధి కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

◆ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్, జగద్గిరిగుట్ట డివిజన్ బీఆర్‌ఎస్ నాయకుడు వేణుయాదవ్ ఆధ్వర్యంలో బీజేపీకి చెందిన బాలు, ఉమేష్ లతో పాటు వారి అనుచరులు బీఆర్‌ఎస్‌లో చేరగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ.. ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీ, కాంగ్రెస్‌లను ప్రజలు ఛీకొడుతున్నారని విమర్శించారు. భారీ మెజార్టీతో తాను హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు.



గోదావరి హోమ్స్ సీతా అంబియన్స్ అపార్ట్‌మెంట్‌లో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే



ఎమ్మెల్యేకు మద్దతు తెలుపుతున్న బౌరంపేట్ ముదిరాజ్ సంఘం నాయకులు

◆ జగద్గిరిగుట్ట డివిజన్ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ సంఘం సభ్యులు ఏకగ్రీవ తీర్మాణం చేశారు.

◆ నిజాంపేట్ కార్పొరేషన్ సాయినగర్, మిథిలానగర్‌లలో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించగా పలువురు పార్టీలో చేరారు. వేంకటేశ్వర సమేత అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ విష్ణువర్ధన్ రావు, ఠాగూర్‌ల ఆధ్వర్యంలో స్థానికులు బీఆర్‌ఎస్‌లో చేరారు.

◆ కొంపల్లిలోని పామ్‌మిడోస్‌లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డితో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందన్నారు. కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో కోట్లాది నిధులు వెచ్చించామన్నారు. స్థానిక అభివృద్ధిని చూసి మరో సారి ఎమ్మెల్యేగా వివేకానంద్‌ను ఆశీర్వదించాలన్నారు.

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాచుపల్లి, సాయి నగర్‌లలో స్థానిక కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే వివేకానంద్ ఎన్నికల ప్రచారం నిర్వహించి అనంతరం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

◆ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ వార్డులో కార్పొరేటర్ చెట్ల దివాకర్ ఆధ్వర్యంలో సాయికృష్ణ కాలనీ, లోహిత్ రెసిడెన్సి, గోతిక్స్ ఫ్రె డ్ అపార్ట్‌మెంట్ వాసులు ఎమ్మెల్యే వివేకానంద్‌కు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు చేశారు.

◆ జీడిమెట్ల డివిజన్ గోదావరి హోమ్స్‌లోని సీతా అంబియన్స్ అపార్ట్‌మెంట్‌లో ఎమ్మెల్యే కేపీ వివేకానంద ప్రచారం నిర్వహించారు.



ఎమ్మెల్యే వివేకానంద్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



జగద్గిరిగుట్ట వడ్డెర సంఘం నాయకులతో..



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన సాయినగర్ వాసులు



కొంపల్లిలో ఎమ్మెల్యే వివేకానంద్, మంత్రి మల్లారెడ్డి



సాయినగర్‌లో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో..